పొంచి ఉన్న ప్రమాదం



గుండ్లపోచంపల్లి
ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంత

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి ప్రధాన రహదారిలో మ్యాన్‌హోల్‌పై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. గుండ్లపోచంపల్లి –అపరెల్‌పార్క్ ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్డు కుంగిపోయి, మ్యాన్‌హోల్ కుంగుతోంది. దీంతో వాహనదారులు ఆ రోడ్డులో ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదాల భారినపడే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మర్యాద పూర్వక కలయిక



ఇన్‌స్పెక్టర్‌ను సత్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కీసర: కీసర పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులును నాగారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ సీనియర్ నేత గూడూరు అంజనేయులుగౌడ్, స్థానిక నేతలు శ్రీనివాస్, మధుగౌడ్, బాషా తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు.

కనుల పండువగా బోనాలు

మల్లాపూర్: కనుల పండువగా మల్లాపూర్ బోనాల జాతర ఆదివారం జరిగింది. మల్లాపూర్‌లోని ఈదమ్మ, పోచమ్మ, వెంకటరమణకాలనీలోని ఆరె పోచమ్మ అమ్మవార్లకి ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు బారులు తీరారు. పలహారబండ్లు, తొట్టెల ఊరేగింపు కోలాహలంగా సాగింది. యువత నృత్యాలతో హోరెత్తించారు.

బోనాల జాతరకు ఎంపీకి ఆహ్వానం

అల్వాల్: యాప్రాల్ మహంకాళి దేవాలయంలో ఈనెల 10న నిర్వహించే బోనాల జాతరకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. డాక్టర్ సత్యానారాయణబాబు, వెంకటేష్, పర్వతాలు, సంజయ్‌లాల్, పరమేష్, రాంరెడ్డి, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద సలహా శిబిరం



సాక్షి, సిటీబ్యూరో: నేరేడ్‌మెట్‌లోని ఋషి పీఠం చారిటబుల్ ట్రస్ట్ గ్లోబల్ హెడ్ క్వార్టర్స్ వేదికగా సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యురాలు, వైద్య విదుషీమణి డాక్టర్ గాయత్రీదేవి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద సలహా శిబిరం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ శిబిరంలో అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డా.గాయత్రీదేవి మాట్లాడుతూ.. గత పాతికేళ్లుగా ఋషి పీఠం పత్రిక ద్వారా ఆరోగ్యసూత్రాలు, అనారోగ్యసమస్యలకు పరిష్కారాలు చూపుతున్నానని చెప్పారు. ఏడాదికి ఒక్కసారైనా ఇలాంటి ఉచిత ఆయుర్వేద శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఋషి పీఠం ట్రస్టీ ఎం. సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు



జగద్గిరిగుట్ట: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ ఎస్.చలపతిరావును కుత్బుల్లాపూర్‌కు చెందిన సీనియర్ న్యాయవాదులు అరుణ, ఉప్పల అనిల్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చలపతిరావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



మేడ్చల్ గడిమైసమ్మ బోనాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఘట్‌కేసర్‌లో మాజీ చైర్‌పర్సన్ పావని

భక్తి శ్రద్ధలతో శ్రావణమాస పూజలు

కీసర ఆలయానికి భక్తుల తాకిడి ● అమ్మవారి ప్రత్యేక పూజల్లో ప్రజా ప్రతినిధులు

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో బోనాల వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మేడ్చల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని గడిమైసమ్మ అమ్మవారి బోనాల వేడుకల్లో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. యువకులు పలహారం బండ్లు ఊరేగించారు.

◆ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి గోసాయిగూడలో నూతనంగా నిర్మించిన పోచమ్మ బోనాల ఉత్సవాల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం బోనాల వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వెంకటాపూర్‌లోని అమ్మవారి ఆలయంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక నేతలు రామారావు, వెంకటేష్, ఓరుగంటి వెంకటేష్, సామల సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గోసాయిగూడలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని ఘట్‌కేసర్, అంకుషాపూర్ గ్రామంలో బోనాల పండుగ కనుల పండువగా జరిగింది. పసుపు, కుంకుమ, వేపాకులతో బోనాలను అందంగా అలంకరించి డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా పోచమ్మ, మహంకాలమ్మ, నాగులమ్మ అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



వెంకటాపూర్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శ్రావణమాస శుద్ధ నవమి పూజలు



స్వామివారి దర్శనానికి క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు



రామలింగేశ్వరస్వామి

కీసర: కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం శ్రావణమాస శుద్ధ నవమి సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే సోమదర్శనం కోసం వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చారు. అదేవిధంగా ప్రధాన గోపురం ఎదురుగా ఉన్న శివలింగానికి పాలు, పుష్పాలు, కుంకుమ, పసుపు, నెయ్యి తదితర పంచామృతాలతో అభిసేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణ, ఈవో సుధాకర్‌రెడ్డి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న సీఆర్‌పీఎఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ అపర్ణ

జవహర్‌నగర్: తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో ఇటీవల నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో సీఆర్‌పీఎఫ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 5 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ అపర్ణ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్‌లు విద్యార్థులను అభినందించారు. సీఆర్‌పీఎఫ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికకావడం అభినందనీయమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ హరిశంకర్, హెడ్ మిసెస్ ఆశాజీకుమార్, ఉపాధ్యాయులు కిషోర్, వెంకటరాజు, ఈశ్వర్‌రావు, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కుత్బుల్లాపూర్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల సంక్షేమ ప్రతినిధులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రాలు అందజేశారు. గాజులరామారం డివిజన్ సాయిగ్రామం కాలనీలో భూగర్భ డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని అధ్యక్షుడు అరుణ్‌కుమార్, యండమూరి ఎం గ్రీన్ ఆష్యన్స్ కాలనీలో రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధ్యక్షుడు చంద్రశేఖర్ విన్నవించారు. వీటిపై స్పందించిన వివేకానంద్ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

ఎమ్మెల్యే పూజలు

చింతల్ డివిజన్ శ్రీసాయినగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీసాయినగర్ కాలనీ వాసులు కర్నెకంటి లక్ష్మణ్, కర్నెకంటి మల్లేశ్, కల్యాణ్ రావు పాటిల్, చిరంజీవి, బాలాజీ, సుబ్రమణ్యం, రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రాలు ఇస్తున్న ప్రజలు

లయన్ సురేశ్‌కుమార్‌కు అవార్డు

చింతల్: లార్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు లయన్ డాక్టర్ సురేశ్‌కుమార్ నిత్యాన్నదాన వైభవ రత్నం అవార్డును అందుకున్నారు. త్యాగరాయ గాన సభ కళా మందిరంలో లలిత కళా సమాఖ్య ఈ అవార్డును ఆదివారం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని, 8 ఏళ్లుగా తాను చేపడుతున్న నిత్యాన్నదానం ద్వారా 7 లక్షల మందికి భోజనం అందించడం సంతోషానిచ్చిందన్నారు. లయన్ జీఆర్ సుజాత, జూబ్లీహిల్స్ లయన్స్ క్లబ్ ప్రతినిధి గిరిజారెడ్డి సహాయ సహకారంతో అన్నదానం నిరాటంకంగా కొనసాగుతోందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ, పేదవారికి అంతిమయాత్ర వాహనం, పేద విద్యార్థులకు చేయూత, సామూహిక వివాహాలు, ఉచిత కంటి ఆపరేషన్లు వంటివి కూడా చేపట్టామని తెలిపారు.



దశల వారీగా సమస్యల పరిష్కారం

కాప్రా: చిలుకానగర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, దశలవారీగా సమస్యలు పరిష్కరించుకుని ముందుకెళ్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం చిలుకనగర్ డివిజన్‌లో పర్యటించిన ఆయన రూ.1,07,50,000 నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కల్యాణ్‌పురి ఇందిరానగర్, జాహిద్‌నగర్, బీరప్పగడ్డలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఈస్ట్ కల్యాణ్‌పురిలో కమ్యూనిటీహాల్, రాఘవేంద్రనగర్, చిల్కానగర్‌లో సీసీరోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పైపులైన్ పనులు చేపట్టనున్నారు. కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ డీఈ వెన్నెల, ఏఈ రాధిక, బీఆర్ఎస్ నేతలు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

'ఎన్ఎంఏఏ' అథ్లెటిక్స్‌లో ప్రతిభకు అభినందన

అల్వాల్: నగరంలోని జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఎన్ఎంఏఏ అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సైనిక్‌పురికి చెందిన పల్లపు డేవిడ్‌రాజు షాట్‌పుట్‌లో కాంస్య పతకం, డిస్కస్‌త్రోలో రజతం సాధించాడు. ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిలు డేవిడ్‌రాజును అభినందించారు.

'గ్రామ దేవతలను కొలుస్తే అన్నీ శుభాలే '

మల్లాపూర్: గ్రామ దేవతలను కొలుస్తే అన్ని శుభాలే కలుగుతాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఓల్డ్ మల్లాపూర్‌లోని ఈదమ్మ ఉప్పలమ్మ, పోతరాజు శిఖర ప్రతిష్ఠాపనోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఓల్డ్ మల్లాపూర్ ఈదమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

మేడిపల్లి: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధి 12వ డివిజన్ బుద్ధానగర్ రోడ్డు నెంబర్–8 40 ఫీట్ రోడ్డులో కంబాలపల్లి శ్యామ్‌సుందర్, శివకుమార్‌ల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనివాసకల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్‌సింగ్, మాజీ కార్పొరేటర్ భీంరెడ్డి నవీన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.

దేశ పరిస్థితులకు అనుగుణంగానే రాజ్యాంగ రూపకల్పన



ఘట్‌కేసర్: అంబేడ్కర్ 18 డిగ్రీలు అభ్యసించి ప్రపంచంలోని 60 దేశాల రాజ్యాంగాలు చదివి దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని ఉపేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ బాధ్యుడు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదని, సబ్బండ వర్గాల ఉన్నతికి పాటుపడిన మహనీయుడని కొనియాడారు. దాసు, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, రాజేష్‌కుమార్, అంజయ్య, కృష్ణంరాజు, అఖిల్, శివకృష్ణ, లలిత్ పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్సీ



బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని నాగుల ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు అభిషేకాలు, కుంకుమార్చనల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. కార్పొరేటర్ సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, బాలాజీ నాయక్, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళీ యాదవ్, సీనియర్ నాయకులు దర్శన్‌రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల బాబు తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న సతీశ్‌సాగర్

కుత్బుల్లాపూర్: రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బూత్‌స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి సూచించారు. కొంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు పెద్దబుద్దుల సతీశ్‌సాగర్ అధ్యక్షతన మున్సిపల్ స్థాయి కమిటీలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. మల్లారెడ్డితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు సత్తా చాటేందుకు ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, ఎన్నికల హామీలను నెరవేర్చని విషయాన్ని ప్రజల్లోకి గట్టిగా తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం మున్సిపల్ పరిధిలో చేపట్టబోయే భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరితరావు, అసెంబ్లీ కో.కన్వీనర్ శివాజీరాజు, గిరిజన మోర్చా జిల్లా నాయకుడు శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు చక్రధర్, నర్సింగ్‌రావు, కొంపల్లి మున్సిపల్ నాయకులు, బూత్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

'చిరు వ్యాపారులపై వేధింపుల తగవు'



నిజాంపేట్: మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రగతినగర్‌లోని పేద ప్రజలు, చిరువ్యాపారులపై చేసిన దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రగతినగర్ ఏనుగు బొమ్మల చౌరస్తా వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రత్నదీప్, మోర్ లాంటి సూపర్ మార్కెట్ల వద్ద, వైన్స్‌ల వద్ద రోడ్లపై అడ్డంగా బైక్‌లు, కార్లు పెట్టిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారులపై మాత్రం దౌర్జన్యం చేయడం అన్యాయమన్నారు. రాజీవ్ గృహకల్ప నుంచి రాజధాని స్కూల్‌కి వెళ్లే దారిలో సర్వే నంబర్ 90,94లో నూతన రోడ్డును ఆక్రమించుకుని కమర్షియల్ షాపులు వేశాయని, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. చిరు వ్యాపారులపై దాడులని వెంటనే ఆపాలని లేకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దస్తగిరి, ఇమ్రాన్, పాషా, రామారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

నూతన కన్వెన్షన్ ప్రారంభం

ఘట్‌కేసర్: అవుషాపూర్ కేపాల్‌లో నూతనంగా నిర్మించిన డీజీఆర్ కన్వెన్షన్ హాల్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, లక్ష్మారెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు. కొండల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, బిక్షపతిగౌడ్, ప్రతాపరెడ్డి, గోపాల్‌రెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ !



గౌతంనగర్: డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ సెవెన్‌హిల్స్ పాఠశాల సమీపంలో ప్రధాన రోడ్డు పక్కన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు సైతం భయభ్రాంతులకు గురౌతున్నారు. విద్యుత్ వైర్లు రోడ్లకు వేలాడుతూ ఉండటంతో వర్షాకాలంలో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలి

మల్లాపూర్: వైద్యం కోసం పేదవారికి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాచారంలో అనాహా డెర్మా, ఆర్థోక్లినిక్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సామల రఘు, ప్రసాద్, శ్రీలత, గ్రేటర్ బీఆర్ఎస్‌నేత సాయిజెనిశేఖర్ పాల్గొన్నారు.

పండుగ సాయన్నకు ఘన నివాళి



రామంతాపూర్ : పాలమూరు ముద్దుబిడ్డ అణగారిన ప్రజల అభివృద్ధికి పోరాడిన పండుగ సాయన్న జయంతి ఆదివారం రామంతాపూర్ ముదిరాజ్ ఐక్యవేదిక అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో వెంకట్‌రెడ్డినగర్ బస్టాండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నేతలు మాట్లాడారు. బీసీలు, బహుజనులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలన్నదే సాయన్న లక్ష్యంగా ఉండేదన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. బీజేపీ సీనియర్ నేత గడ్డం సాయికిరణ్, సోమశేఖర్‌గౌడ్, సుధాకర్, ఎల్లాచారి, కొంపెల్లి ఉపేందర్‌ముదిరాజ్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.